క్లుప్తంగా

ఘనంగా మన్యుసూక్త హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

మహారాణిపేట : మెయిన్‌రోడ్డులోని శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో చైత్ర పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం మన్యుసూక్త హోమం ఘనంగా జరిగింది. ప్రతి నెల పౌర్ణమి తిథి నాడు దేవాలయంలో ఈ హోమం నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈ మంగళవారం చైత్ర పౌర్ణమితో పాటు హనుమ విజయోత్సవం సందర్భంగా భక్తులు తరలి వచ్చారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నరఘోష, శత్రుఘోష, రుణబాధ నివారణ, గ్రహ శాంతి, కార్యసిద్ధి కోసం నిర్వహించిన హోమంలో భక్తులు రూ. 516 చెల్లించి పాల్గొన్నారు. వారికి స్వామి వారి ప్రసాదం అందజేశామని దేవాలయ ఈవో అల్లు జగన్నాథం తెలిపారు.

సిరులతల్లికి అష్టదళ పద్మారాధన



స్వర్ణ పుష్పాలతో అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి, ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వి. రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పోలమాంబ పరస



పోలమాంబ అమ్మవారు

దాబాగార్డెన్స్ : నియోజకవర్గ పరిధి ఆశిపాప వీధిలో వెలసిన పోలమాంబ పరస మంగళవారం ఘనంగా నిర్వహించారు. పండగను పురస్కరించుకుని ఉదయం విశేష అభిషేకాలు జరిపారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం పెద్ద ఎత్తున పరస నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిపారు. పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పండగను పురస్కరించుకుని ఈ నెల 27న అన్నదానం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ తెలిపింది.

నీలమ్మ వారి సన్నిధిలో వాసుపల్లి



అమ్మవారి దర్శనానికి విచ్చేసిన వాసుపల్లిని సత్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 35వ వార్డు పువ్వుల సందులో వెలసిన నీలమ్మ వారి పరస మహోత్సవంలో వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గ అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని అమ్మవారికి విశేష పూజలు చేశారు. ఆలయ కమిటీ వాసుపల్లిని సత్కరించింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బద్రీ, దేముడు బాబు, రాంబాబు, పరమేష్, వార్డు నాయకుడు అలపన కనకరెడ్డి, ఆదివిష్ణు, వాసర్ల సుబ్రహ్మణ్యం, జె. సూర్యనారాయణ, రూప తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అబద్ధాల పుట్ట

- సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం
- అవినీతిరహిత పాలన అందించిన వైఎస్సార్‌సీపీయే మళ్లీ అధికారంలోకి వస్తుంది
- 38వ వార్డు ఎన్నికల ప్రచారంలో వాసుపల్లి గణేష్‌కుమార్



వాసుపల్లిపై అభిమానం చాటుతున్న పెద్దాయన



బుక్కావీధిలో వాసుపల్లికి హారతులు పడుతున్న మహిళలు

దాబాగార్డెన్స్ : చంద్రబాబు అబద్ధాల పుట్ట అని దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ విమర్శించారు. మంగళవారం 38వ వార్డులో రెండో రోజు విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు వల్ల ఒరిగేదేమీ లేదనే జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలు, కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ప్రచారంలో వార్డు నుంచి పలువురు జనసేనకు చెందిన యువకులు వాసుపల్లి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి వాసుపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దక్షిణ నియోజకవర్గ పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, ఇటీవల వైఎస్సార్‌సీపీలో చేసిన జనసేన మత్స్యకార విభాగం నాయకుడు డాక్టర్ మూగి శ్రీనివాసరావుతో కలిసి వాసుపల్లి ఓటర్లను కలిసి ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. వార్డు నాయకుడు సన్యాసిరావు నేతృత్వంలో నిర్వహించిన ప్రచారం పంజా జంక్షన్ నుంచి అగ్రహారం వీధి, బుక్కావీధి, పెద్ద కాలువ ఏరియా, యాసీన్ బాబా దర్గా సెంటర్, కంచరవీధి, వేంకటేశ్వర టెంపుల్ ఏరియా, భూలోకమ్మ ఆలయ ప్రాంతం, శ్రీరామ్ పాఠశాల జంక్షన్ తదితర ప్రాంతాల్లో సాగింది. ఈ సందర్భంగా వాసుపల్లికి మహిళలు హారతులు పట్టారు. బీచ్‌రోడ్డు బుక్కావీధిలో వాసుపల్లిపై అభిమానంతో ప్రజలు పూలవర్షం కురిపించారు. జై ఎమ్మెల్యే వాసుపల్లి అంటూ నినదించారు. వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ కేఎస్ఎన్ మూర్తి వాసుపల్లికి మద్దతు పలికారు. ప్రచారంలో మాజీ కార్పొరేటర్లు చింతపల్లి పోతురాజు (పులి), గరికిన గౌరీ, వార్డు నాయకులు రామోజీ పెదబాబు, పెద గాడ బాబ్జి, గురజాపు రవి, పాటోజు ప్రసాద్, కోసూరు సురేష్, జెర్రిపోతుల ప్రసాద్, వల్లి శ్రీను, బెహరా వెంకటరత్నం, ఉమ్మడి సుధా, కోసూరు వాసు, సుజాత, సారిపల్లి అరుణ, బల్లి శ్రీను, పట్టా స్వామి, ఉమ్మడి వంశీకృష్ణ, వాడమొదుల దిలీప్, నరేష్, చిన్ని కృష్ణ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



యాసీన్ బాబా దర్గా వద్ద ముస్లింలతో వాసుపల్లి

జగనన్నే మళ్లీ రావాలి

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం అని 38వ వార్డు ప్రచారంలో వాసుపల్లి గణేష్‌కుమార్ పేర్కొన్నారు. గతంలో ఏ నాయకుడు చేయని రీతిలో సీఎం జగన్ అభివృద్ధి, సంక్షేమం అందించారని కొనియాడారు. అవ్వాతాతలు ఎటువంటి శ్రమ లేకుండా ఇంటి వద్దే వారికి పింఛన్లు అందజేశారని తెలిపారు. పేదల బతుకులు బాగుపడాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిని కావాలని తెలిపారు.



ప్రచారానికి వచ్చిన వాసుపల్లిపై అభిమానం చాటుకుంటున్న వృద్ధురాలు

వాసుపల్లికి పెరుగుతున్న మద్దతు



కోడూరు అప్పలరత్నం సమక్షంలో పార్టీలో చేరిన 30వ వార్డు టీడీపీ కార్యకర్తలతో వాసుపల్లి

అల్లిపురం : వైఎస్సార్‌సీపీ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌కు వివిధ వర్గాలు, సంఘాల నుంచి రోజు రోజుకీ మద్దతు పెరుగుతోంది. స్వచ్ఛందంగా పలు సంఘాల ప్రతినిధులు వచ్చి తమ మద్దతు తెలియజేస్తున్నారు. పార్టీలో చేరికలు గత కొన్ని రోజులుగా వెల్లువలా కొనసాగుతున్నాయి. వారికి వాసుపల్లి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. సీఎం జగన్ సంక్షేమ పాలన మెచ్చి పార్టీలో చేరుతున్నట్లు మద్దతు తెలిపిన వారు చెబుతున్నారు.

విశాఖ కిక్ బాక్సర్ల మద్దతు..

35వ వార్డు పార్టీ అధ్యక్షుడు అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో కిక్ బాక్సింగ్ చైర్మన్ టెంకి దుర్గ సమక్షంలో 60 మంది బాక్సర్లు పార్టీలో చేరారు. వారిని వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

40 మంది టీడీపీ కార్యకర్తల చేరిక..

30వ వార్డు కార్పొరేటర్ కోడూరి అప్పలరత్నం సమక్షంలో టీడీపీ నేత దూడ అప్పారావు ఆధ్వర్యంలో వార్డుకి చెందిన 40 మంది టీడీపీ కార్యకర్తలు పార్టీలో చేరారు. వారిని వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

37వ వార్డు నుంచి జనసేన కార్యకర్తల చేరిక..

వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ ఆధ్వర్యంలో జబ్బర్‌తోటకు చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్తలు పార్టీలో చేరారు. వారిని వాసుపల్లి పార్టీలోకి ఆహ్వానించారు.

దళిత ద్రోహి చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారు

- రాష్ట్ర దళిత క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ వరప్రసాద్



వాసుపల్లికి అభినందనలు తెలియజేస్తున్న వరప్రసాద్ తదితరులు

అల్లిపురం : ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేసిన చంద్రబాబు కూటమికి ప్రజలే బుద్ధి చెబుతారని రాష్ట్ర దళిత క్రిస్టియన్ జేఏసీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెరికి వరప్రసాద్ అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ను మంగళవారం సాయంత్రం ఆయన ఆశీలమెట్ట కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు వచ్చిన పాస్టర్లు వాసుపల్లి గెలుపునకు ప్రార్థనలు చేసి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వచ్చిన సర్వేల ఆధారంగా దక్షిణలో వాసుపల్లి అఖండ మెజార్టీ సాధించబోతున్నారన్నారు. కార్యక్రమంలో ఏపీ పాస్టర్స్ ఫెడరేషన్ కార్యదర్శి జేమ్స్, క్రిస్టియన్ లీడర్లు సుధాకర్ పాల్, హేమంత్ కుమార్, హనీ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

28న గౌడ ఎడ్యుకేషనల్ అవార్డుల ప్రదానం

దాబాగార్డెన్స్ : ఈ నెల 28న గౌడ కులంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గౌడ ఎడ్యుకేషనల్ అవార్డులు అందజేయనున్నట్టు విశాఖ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మార్గాన రామారావు గౌడ్ తెలిపారు. అలాగే ఆ రోజు గౌడ కుల వధూవరులకు ఉచిత వివాహ పరిచయ వేదిక ఏర్పాటు చేసినట్టు చెప్పారు. నగరంలో గల గౌడ సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గౌడ సంఘీయులు వారి పిల్లల ఎడ్యుకేషన్ సర్టిఫికెట్లు నేరుగా గానీ, పోస్టల్ ద్వారా గాని ఈ నెల 26లోగా పంపాలన్నారు. మరిన్ని వివరాలకు 9440428182 నంబరులో సంప్రదించాలని తెలిపారు. కామన వెంకట సుబ్బారావు, దీవి నారాయణ, జెర్రిపోతుల ప్రసాద్, అత్తిలి శంకర్రావు, యరకల భవానీ, పి. శివ, ఏవీఎస్ఎన్ మూర్తి, మేరువ గణేష్, మేకుల మధు, చలమోలు శ్రీనివాసరావు, పడమట శ్రీనివాసరావు, వీర్ని నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావు సేవలు నిరుపమానం



నారాయణరావు, హనితను సత్కరిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు తదితరులు

మహారాణిపేట : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పర్యవేక్షకుడిగా పని చేస్తూ పదోన్నతిపై ప్రభుత్వ విక్టోరియా ఆస్పత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా వెళ్లిన వై.నారాయణరావుకు, సివిల్ సర్వీసెస్‌లో 887 ర్యాంకు సాధించిన వేములపాటి హనితకు మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు మాట్లాడుతూ నారాయణరావు సేవలను కొనియాడారు. 2011 నుంచి ఆయనతో తనకు పరిచయం ఉందని, ఇలాంటి వ్యక్తి డీఎంహెచ్‌వో కార్యాలయానికి ఎంతో అవసరమన్నారు. కార్యాలయంలో శిక్షణ పొందుతున్న వేములపాటి హనిత సివిల్ సర్వీసెస్‌లో ర్యాంకు సాధించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆమె త్వరలో కలెక్టర్‌గా విశాఖ జిల్లాకే వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఏవో సుమతి, జిల్లా ఎయిడ్స్ నివారణాధికారి డాక్టర్ పి.పూర్ణేంద్రబాబు, నోడల్ అధికారి డాక్టర్ బి.ఉమావతి, డాక్టర్ సమత, దుర్గాప్రసాద్, జిల్లా మీడియా విస్తరణ అధికారి (డెమో) బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల చైతన్యంపై అవగాహన



పోటీలో విజేతగా నిలిచిన విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న రాజేంద్ర చౌదరి

దాబాగార్డెన్స్ : కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటర్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవస్థీకృత ఓటర్ల విద్య, ఓటర్ల భాగస్వామ్యం కార్యక్రమంలో భాగంగా స్వీప్‌పై వయోజన ఓటర్లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, సీబీసీ రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశంలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఓటింగ్ శాతం పెరగడానికి యువత ముందుకు రావాలన్నారు. స్వీప్ జిల్లా నోడల్ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె. రామారావు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఓటర్లకు అవగాహన కల్పించడానికి వివిధ బృందాల ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలో విజేతలకు రాజేంద్ర చౌదరి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీబీసీ సహాయ సంచాలకుడు షఫీ, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై. లక్ష్మి, స్వీప్ టీం పుష్పరాజం, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని ఆలయంలో పౌర్ణమి పూజలు

- ఇసుకకొండకు పోటెత్తిన భక్తులు



రమా సహిత సత్యనారాయణ స్వామి

దాబాగార్డెన్స్ : ఇసుకకొండ (బాబాజీ కొండ)పై వెలసిన రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. చైత్ర పౌర్ణమి సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు జరిపారు. వేకువ జాము 4 గంటల నుంచే భక్తులు స్వామి దర్శనానికి బారులు తీరారు. నగరం నుంచే కాక ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామి దర్శనానికి తరలి వచ్చారు. ఆలయ మండపంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు జరిగాయి. ధ్వజస్తంభం చుట్టు భక్తులు ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయ ఈవో బుద్ధ మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షించారు. ఎండ తీవ్రత దృష్ట్యా దేవస్థానం మంచినీటిని అందజేసింది, ఉచిత ప్రసాదం పంపిణీ చేశారు. పలువురు ప్రముఖులు స్వామిని దర్శించుకున్నారు.

వైఎస్సార్‌సీపీ నేతల ఇంటింటి ప్రచారం



పచ్చిరిపల్లి రాము ఆధ్వర్యంలో ప్రచారం



ప్రచారం చేస్తున్న బోర విజయలక్ష్మి తదితరులు



మిరపకాయలవీధిలో ప్రచారం చేస్తున్న బొడ్డేటి ప్రసాద్ తదితరులు



30వ వార్డులో ప్రచారం చేస్తున్న అప్పలరత్నం

మహారాణిపేట : జీవీఎంసీ 30వ వార్డు కార్పొరేటర్ కొడూరు అప్పలరత్నం వార్డులో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం వార్డు పరిధిలో తాడివీధి, కుమ్మరివీధి, కొత్త సాలిపేట, జెండా చెట్టు తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, దశమంతుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో..

అల్లిపురం : నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ బోర విజయలక్ష్మి, బల్లిగిరి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆడారి వెంకట మహేష్ ఆధ్వర్యంలో వివేకానందకాలనీ, అమ్మవారివీధి ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పచ్చరిపల్లి రామారావు ఆధ్వర్యంలో..

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రామారావు, ఎం.రమేష్ ఆధ్వర్యంలో నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం నుంచి బంగారుమెట్ట, గౌరీవీధి, ఎస్సీ కాలనీ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి పార్టీని గెలిపించాలని కోరారు. కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో..

33వ వార్డు నాయకుడు బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో మిరపకాయలవీధి ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల శ్రీహరిరెడ్డి, ఎల్లంకి చిన్నమ్మలు, పాల్తేటి ఊర్వశి, శివ, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

36వ వార్డులో..

దాబాగార్డెన్స్ : జీవీఎంసీ 36వ వార్డులో కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ మంగళవారం గొడారిగోతులు, ఏవీఎన్ కాలేజీ డౌన్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

మండల అధ్యక్షుడు పీతల వాసు మంగళవారం 29వ వార్డు పరిధి బీచ్‌రోడ్డు, గ్రాండ్‌బే హోటల్ ప్రాంతం, సూర్యానగర్‌లో ముమ్మరంగా ప్రచారం చేశారు. కనకల ఈశ్వర్, బుల్లెట్ రవి, గుమ్మడి చంద్రమౌళి, నడుపూరి రాజు, బుజ్జి, తుపాకుల రమేష్, ఉరికిటి శివ, పండు, జయంతి, మహేశ్వరి, వడ్డాది శివ, పప్పు కమల, పొట్నూర్ అన్నపూర్ణ, శివ, నందవరపు శ్రీనివాస్, సారిపల్లి శివశంకర్, భారతి, కిలాని మురళీ తదితరులు పాల్గొన్నారు.

నీలాపు లక్ష్మి ఆధ్వర్యంలో..

మహిళా నాయకురాలు నీలాపు లక్ష్మీ 29వ వార్డు పరిధి దిబ్బలపాలెం, చందకవీధి, రామాలయం వీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఉండమ్మ బొట్టు పెడతా..అంటూ గడప గడపకు వెళ్లి బొట్టు పెట్టే కార్యక్రమం నిర్వహించారు. జయంతి, మహేశ్వరి, సూర్యకళ, భారతి, కమల, అన్నపూర్ణ, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో..

జీవీఎంసీ 39వ వార్డులో 36, 38, 39 వార్డుల మండల అధ్యక్షురాలు కొల్లి సింహాచలం నల్లావారి వీధి, రుద్రవారి వీధి, రాణిబొమ్మ, థామ్సన్ స్ట్రీట్, మౌలాలీపంజా, గానుగులవారి వీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముజీబ్‌ఖాన్ ఆధ్వర్యంలో..

బొత్స ఝాన్సీ, వాసుపల్లిని గెలిపించాలంటూ పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ముజీబ్‌ఖాన్ 38వ వార్డు సాలిపేట, మౌలాలీపంజా తదితర ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. వార్డు నాయకుడు ముత్తు సోములు, కమల్, సత్య, దూడ తాతారావు, రమణ, ఇబ్రహీం, వెంకటి, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.



39వ వార్డులో ప్రచారం చేస్తున్న ముస్లిం మైనార్టీ నాయకుడు ముజీబ్‌ఖాన్



36వ వార్డు పరిధి గొడారిగోతుల్లో ప్రచారం చేస్తున్న మాసిపోగు మేరీజోన్స్



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం తదితరులు



29వ వార్డులో ప్రచారం చేస్తున్న నీలాపు లక్ష్మి



29వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు

రైతులకు అందుబాటులో విత్తనాలు



మాట్లాడుతున్న డాక్టర్ ప్రశాంతి

మహారాణిపేట : వేరు సెనగలో లావు గింజ రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు అవసరం మేరకు ఇండెంట్ పెడితే యూనివర్సిటీ నుంచి వ్యవసాయ శాఖకు సరఫరా చేస్తామని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎల్.ప్రశాంతి అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తర కోస్తా మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి రెండో రోజు సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతుల అవసరాల మేరకు చేయాల్సిన పరిశోధనాంశాలను శాస్త్రవేత్తలకు దిశా నిర్దేశం చేశారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ కె.ఎస్.ఎస్.నాయక్ వేరుసెనగలో కొత్తగా వచ్చిన రకాల మీద అవగాహన కల్పించారు. ఆత్మ పథకం ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాబార్డ్ జీఎం నాగార్జున వివరించారు. శాస్త్రవేత్తలు, జిల్లా వ్యవసాయ అధికారులు, అభ్యుదయ రైతులు పరిశోధన, విస్తరణ కార్యక్రమాలపై చర్చించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సహ సంచాలకులు డాక్టర్ పి.వి.కె.జగన్నాథరావు, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ ప్రతినిధి ఎన్. బాలు నాయక్, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల వ్యవసాయ అధికారులు శ్రీధర్, రామారావు, అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.